

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 27 ఫిబ్రవరి 2025 | 10 పేజీలు




# మహా జాతరతో రాజన్న క్షేత్రం జనసంద్రం







- రాజన్నను దర్శించుకున్న లక్షలాది భక్తులు
- స్వామివారికి ప్రత్యేక పూజలు
- ప్రాంగణంలో జాగారాల జోరు
- ఆకట్టుకున్న శివార్చన
- స్వామి వారి సేవలో ప్రముఖులు
- భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు
- పోలీసుల భారీ బందోబస్తు
- కలెక్టర్, ఎస్పీల పర్యవేక్షణ
- రాజన్న సేవలో కేంద్ర మంత్రి బండి సంజయ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ కవిత

**సూర్య వేములవాడ**

దక్షిణ కాశి వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి క్షేత్రం బుధవారం మహా శివరాత్రితో జనసంద్రమైంది. ఆలయ పరిసరాలు, గుడిచెరువు, జాతరగ్రౌండ్ రెండ్రోజులుగా భక్తుల బసతో నిండి పోయింది. ఆధ్మాత్మిక పట్టణమైన వేముల వాడలో నిర్వహించిన జాతరకు లక్షలాదిగా భక్తులు తరలి వచ్చారు. పట్టణంలోని ఆలయ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుకాణ సముదాయలు భక్తుల కొనుగోళ్లతో సందడిగా మారింది.





2లో

# ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

- 15 జిల్లాలలో మొత్తం 773 పోలింగ్ స్టేషన్లు
- కంట్రోల్ రూమ్ నుండి నిరంతర పర్యవేక్షణ
- ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి
- 15 జిల్లాల బ్యాలెట్ బాక్స్‌లో స్వీకరణకు సర్వం సిద్ధం
- ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మెదక్- -నిజామాబాద్- కరీంనగర్-ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఈనెల 27న జరగనున్న పోలింగ్ ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా (మిగతా 2లో)






నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

గురువారం 27 ఫిబ్రవరి 2025



# కన్నుల పండగ శివ కళ్యాణం

## - భక్తులతో కిటకిటలాడిన శైవక్షేత్రాలు

**సూర్య రుద్రంగి**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని శివాలయాలు బుధవారం భక్తులతో కిటకిటలాడాయి. మండల కేంద్రంలోని అడవి ప్రాంతంలో గల శ్రీ బుగ్గ రాజరాజేశ్వర ఆయలంలో స్వామివారి కళ్యాణం మహెూత్సవం





కన్నుల పండుగగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం శివ నమస్కరణతో మారుమోగింది. అర్చకులు ఉదయం నుంచి పూజలు, అభిషేకాలు, హెూమం లాంటి కార్యక్రమాలు జరిపించారు. స్వామివారి కళ్యాణానికి ఆలయ కమిటీ చైర్మన్ పుట్కాపు రాజిరెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించారు. ఎఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత బుగ్గ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి కృపతో గ్రామస్తులు శుఖ సంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ పుట్టుక రాజిరెడ్డి మాట్లాడుతూ గురువారం (నేడు) స్వామివారిని దర్శించుకోవడానికి, జాతరను తిలకించేందుకు భక్తులు పెద్దఎత్తున తరలిరానున్నందున భక్తులకు అన్నదానం, నీటి వసతి లాంటి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, అన్ని కుల సంఘాలు, ప్రజాప్రతినిధులతో కలిసి విజయవంతం చేయాలని ఆలయ  కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తర్రె మనోహర్, పుట్కపు మహేష్, ఆలయ కమిటీ సభ్యులు, శివ స్వాములు, గ్రామస్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# హర హర మహాదేవ శంభో శంకర...

## - వైభవంగా మహాశివరాత్రి వేడుకలు - భక్తులతో కిక్కిరిసిన శివాలయాలు

**సూర్య గంభీరావుపేట**

కోరిన కోర్కెలు తీర్చుతూ భక్తులకు కొంగు బంగారాన్ని అందిస్తున్న మహా శివుడి మహా శివరాత్రి పర్వదిన సందర్భంగా హరహర మహాదేవ శంభో శంకర అంటూ  జంగమయ్య స్వామిని భక్తిశ్రద్ధలతో కొలిచేందుకు శివాలయాల్లో భక్తులు చిన్న పెద్ద అందరు ఆలయాలకు ఉదయం నుంచే బారులు తీరారు. గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలోని శివాలయాల్లో శివుని దర్శించుకునేందుకు శివాలయాలకు క్యూ కట్టారు. ఆలయాలను విద్యుత్ దీపాల అలంకరణలతో సుందరంగా ముస్తాబు చేశారు. పలు ఆలయాల్లో భజనలు



సంకీర్తనలు నిర్వహించారు.

**- బ్రహ్మ సూత్రం కలిగిన  శివాలయం...**

గంభీరావుపేట మండలకేంద్రంలోని శ్రీ సీతా రామస్వామి దేవాలయం యొక్క ఉపాలయం బ్రహ్మసూత్రంతో కూడిన శివలింగం గల శివాలయానికి ఉదయం నుండే భక్తులు బారులు తీరారు. శివాలయాన్ని విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. శివనామ స్మరణతో శివాలయం మార్మోగింది. మండల కేంద్రంలోని మార్కెండయ్య ఆలయంలో శివ పార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాలను గరుడసేవపై పురవీధుల గుండా ఊరేగించారు.



# అపూర్వ విద్యార్థులచే సరస్వతి విగ్రహ ప్రతిష్టాపన

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శివరాత్రి పర్వదినం ప్రయాగ కుంభమేళా చివరి రోజు అయిన బుధవారం రోజున అదే పాఠశాలలో 1993 వ సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు సరస్వతి మాత విగ్రహ ప్రతిష్ట నా ఉత్సవంలో ఘనంగా నిర్వహించారు. ఇదే పాఠశాలలో హిందీ పండిట్‌గా పని చేసిన చందనగిరి దేవయ్య కుమారుడు చందనగిరి హరికృష్ణ సరస్వతి మాత విగ్రహాన్ని చదువుకున్న పాఠశాల మమకారముతో విగ్రహ దాతగా నిలవగా 1993 బ్యాచ్‌కి చెందిన విద్యార్థులు తన వంతు సహకారంగా గద్దె నిర్మాణానికి సహకరించగా చందుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు జువ్వాడి అనిల్ రావు గద్ద నిర్మాణంలో గ్రానైట్ దాతగా సహకారం




అందించగా పాఠశాలలో గద్దెపై సరస్వతి మాత విగ్రహాన్ని నెలకొల్పి బుధవారం రోజున ఘనంగా గ్రామానికి చెందిన పుర:ప్రముఖులచే విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఆవిష్కరణలో భాగంగా పూజారి ఆయచిత్తుల శ్రావణ్ కుమార్ వేదమంత్రాలు పఠిం చగా పూర్వ విద్యార్థులు పూజలు చేసి విగ్రహ ప్రతిష్ట గావించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ గత మూడు మాసాల క్రితం పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో అనుకున్న ప్రకారము పాఠశాలలో విగ్రహాన్ని ప్రతిష్టిపించాలని తీర్మానం మేరకు ఈరోజు ఈ కార్యక్రమాన్ని చేయడం జరిగిందని దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విగ్రహ దాత చందనగిరి హరికృష్ణ మాట్లాడుతూ చిన్నప్పటి స్నేహితులతో కలిసి ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉందని ఈ గ్రామంచే ఎన్నో సంవత్సరాల విడదీయని బంధాన్ని కలిగి ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ మాజీ ఎంపీపీ చిలక పెంటయ్య నాయకులు సిరికొండ శ్రీనివాస్ చిర్రం తిరుపతి చిలుక భూమేశం,పోతారాజు ఈశ్వర్,తిరుపతి రావు, రాచర్ల రాము, రవీందర్ రెడ్డి, 1993 పూర్వ విద్యార్థులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేసిన ఎన్నారై హరీష్

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన క్రీడాకారులకు ఇదే గ్రామానికి చెందిన ఎన్నారై లింగంపల్లి హరీష్ క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ యువత కిరీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో




స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు యాకూబ్, శ్రీహరి, శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం

**సూర్య, ఇల్లంతకుంట**

సిఎం సహాయ నిధి నిరుపేదల కుటుంబాలకు గొప్ప వరమని, ఎంతగానో అండగా ఉంటుందని  కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ బెజ్జంకి శ్రీను



అన్నారు. బుధవారం మండలంలోని తిప్పాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెజ్జంకి తిరుపతి ఆధ్వర్యంలో ప్రభుత్వం మంజూరి చేసిన చెక్కులను పంపిణి చేశారు. అబ్బసాని ఎల్లయ్య రూ. 36వేలు,దాసరి భాగ్యవ్వ రూ. 8వేలు,బొద్దుల ఆకాష్ రూ. 7500లను లబ్ధిదారులకు స్థానిక నాయకులతో కలిసి అందచేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భూంపల్లి రాఘవరెడ్డి లకు  కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ధమ్మని మోహన్,జెరిపోతుల కుమార్, మామిండ్ల రమేష్, మేచినేని భాస్కరరావు, లింగాల శంకర్,కొట్టపెల్లి అంజి, బొద్దుల సదానందం, అబ్బసాని మధు, జేరిపోతుల సురేష్, బోర్ర నిఖిల్, అబ్బసాని మల్లయ్యలున్నారు.

## అనుమతులు లేకున్నా సీసీ రోడ్డు నిర్మాణం

**సూర్య ముస్తాబాద్**

ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఎగువ మానేర్ కుడికాలువ పై సిసి రోడ్డుకు ఇరిగేషన్ అధికారుల అనుమతు



లు లేనప్పటికీ హడావిడిగా సిసి రోడ్డు నిర్మాణం చేస్తున్నారు. ఆ ప్రాంత రైతులు కొంతమంది సిసి రోడ్డు వద్దని వ్యతిరేకించినట్లు ఆరోపణలు ఉన్నాయి. కొంతమంది వ్యక్తుల సౌభల్యం కొరకు సీసీ రోడ్డు వేస్తున్నట్లు ప్రజలు ముచ్చటిస్తున్నారు. పట్టణంలోని మురుగునీరు అంత కాలువలో కలవడం వల్ల నిరంతా కలుషితమై చెత్త చెదారంతో పిచ్చి మొక్కలతో నిండి సాగు నీరు చివరి ఆయకట్టు వరకు చేరడం లేదు. ప్రతి ఏటా చెత్తాచెదారం పిచ్చి మొక్కలను తొలగించడానికి ఇరిగేషన్ అధికారులు లక్షలు వెచ్చిస్తున్నారు. డ్రైనేజీ ప్రక్షాళన కోసం పాలన అధికారి పర్యవేక్షించారు ఇప్పటికీ వరకు ఇలాంటి పనులు చేపట్టలేదు. గ్రామంలో నూతన మురికి కాలువలు సిసి రోడ్లు పనులు ఉన్నప్పటికీ కాలువపై అర కిలోమీటర్ వరకు సిసి రోడ్ పోయడంపై ప్రజలు చెర్చించుకుంటున్నారు. సంబంధిత ఇరిగేషన్ డిఈ రవికుమార్ వివరణ కోరగా కాల్వపైన సిసికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు.

## పలు గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి జాగారాలు

**సూర్య బోయినపల్లి**

మండల కేంద్రంతో పాటు విలాసాగర్, కోరెం తదితర గ్రామాల్లో బుధవారం ఘనంగా మహాశివరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో జాగరణలతో నిర్వహించారు. విలాసాగర్‌లో శ్రీశ్రీశ్రీ త్రిలింగ సంగేశ్వర స్వామి ఆలయంలో మహా



శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు గణపతి మాట్లాడుతూ శివరాత్రి వేడుకలు మూడు రోజులు జరగనున్నట్లు



తెలిపారు. గురువారం సంగమేశ్వర స్వామి కళ్యాణంతో పాటు అన్నపూజ సాయంత్రం రథోత్సవం మహాలింగార్చన జరపనున్నట్లు తెలిపారు శుక్రవారం మహా యజ్ఞంతో కార్యక్రమాలు పూర్తవుతాయని తెలిపారు. కల్యాణోత్సవం రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## టి టి డి ఆలయ చైర్మన్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన  మాజీ సర్పంచ్ 'జిత్తు'

**సూర్య, ఇల్లంతకుంట**

తిరుమలలో తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బిఆర్ నాయుడును మండలం లోని పెద్ద లింగాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ గోడిశేల జితేందర్ గౌడ్ (జిత్తు)బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.




నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
గురువారం 27 ఫిబ్రవరి 2025 4


# హరి...హర...మహాదేవ శంభో శంకర

## - శివనామ స్మరణతో మారు మ్రోగిన కోటిలింగాల శైవక్షేత్రం

**సూర్య, వెల్గటూర్**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల పవిత్ర గోదావరి నది తీరానున్న శ్రీ పార్వతి కోటేశ్వరస్వామి ఆలయం మహాశివరాత్రి పర్వ దినం సందర్భంగా భక్తుల శివనామ స్మరణతో బుధవారం మారు మ్రోగింది. బుధవారం తెల్లవారుజామున ఆలయ అర్చకులు ఉదయత్ పూర్వం స్వామి వారిని గోదావరి నది జలములతో అభిషేకించి, లింగార్చన మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకలు జరిపిన అనంతరం భక్తులను దర్శనాలకు అనుమతించినట్లు ఆలయ ఈవో కాంతరెడ్డి తెలిపారు. ఉదయం తెల్లవారిజామునుండే వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో కోటిలింగాల కు పోటేత్తారు. గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి కోటేశ్వర స్వామిని దర్శించు కోవడానికి భక్తులు ఏర్పాటు చేసిన క్యూలైన్ లో బారులు తీరారు. భక్తుల శివ నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. కోటి ఇసుక రేణువులతో చేసిన సైకత లింగం శ్రీ కోటేశ్వరస్వామికి అభిషేకలు గావించి జాగరణాలు చేయడం ద్వారా పూర్వ జన్మలో చేసిన పాపాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. సైకత లింగరూపంలో కోటేశ్వరస్వామి ని మహి మాన్వితంగల కోరిన కోర్కెలు తీర్చే దేవుడిగా భక్తులు నమ్ముతారు. ఉదయం నుంచి రాత్రి వరకు అభిషేకాలు, అఖండ దీపారాధన, భిల్వార్చనలతో స్వామి వారికీ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్షలది సంఖ్యలో భక్తులు తరలి రావడంతో భక్తుల సౌకర్యం కోసం స్నానాలు ఆచరించడానికి ఘాట్లు, స్త్రీలు దుస్తులు మార్చుకోవడానికి గదులు, ఆలయ ప్రాంగణంలో టెంట్లు, త్రాగునీటి ఏర్పాటు చేసినట్లు ఈవో కాంతరెడ్డి తెలిపారు.



**- ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్ల పై భక్తుల హర్షం**

కోటేశ్వరస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా సీఐ రాంనరసింహారెడ్డి, స్థానిక ఎస్ఐ ఉమసాగర్ 30 మంది పోలీసు సిబ్బందితో ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టారు.ట్రాఫిక్ నియంత్రణకు పోలీస్ శాఖ ఏర్పాట్ల పై భక్తులు, పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ శైవక్షేత్రానికి కరీంనగర్, జగిత్యాల, మంచిర్యాల జిల్లాల నలుమూలల నుండి లక్షలది మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నట్లు తెలుస్తోంది.





## శివాలయాల్లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం లోని కొత్తపేట, ఇటిక్యాల్, అల్లిపూర్ గ్రామాలతో పాటు రాయికల్ పట్టణం లోని గుడికోట ఆలయాల్లో కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,ఆయన కుమారుడు తాటిపర్తి రాంచంద్ర రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి శివ పార్వతులను దర్శించుకొని వివిధ పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయా ఆలయాల పాలకమండలి సభ్యులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని ఘనంగా సత్కరించి, శివ పార్వతుల చిత్రపటంతో పాటు తీర్థప్రసాదాలు,ఆశీర్వచనాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,రాయికల్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,పార్టీ ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,యూత్ నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి,ఆయా ఆలయాల కమిటీ చైర్మన్లు దానవేని రాము,దాసారపు వేణు రావు,మచ్చ శ్రీధర్,ఆయా గ్రామాల, మండల యూత్ కాంగ్రెస్, సీనియర్ నాయకులు,ఆయా ఆలయ పాలక మండలి సభ్యులు, తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## జగిత్యాలలో 24 గంటల నిర్విరామ గాన స్వరాభిషేకం

**సూర్య, జగిత్యాల**



జగిత్యాల లోని వాణి నగర్ లోనీ అతి పురాతనమైన జవ్వాజి పుల్లయ్య శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయంలో డా.నక్క రాజు బుధవారం 24 గంటల నిర్విరామ గాన స్వరాభిషేకాన్ని ప్రారంభం చేశారు. వేద పండితులైన నంబి వాసుదేవా చార్యులు, ఆలయ అర్చకులు రఘు, తదితరులు ఈ కార్యక్రమాన్ని ఆశీర్వచనం చేసి నక్క రాజును ఘనంగా సత్కరించి ప్రారంభింప జేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు జవ్వాజి సందీప్, త్రిశూల్ యూత్ కమిటి కార్యవర్గం, మాజీ కౌన్సిలర్ రేపల్లె హరికృష్ణ, డా.ఆనంద్, ఆధ్యాత్మిక ప్రముఖులు మర్రిపెల్లి సత్యం, దూడ జీవన్, బోయిని పెల్లి శ్రీధర్, ఎన్నం కిషన్ రెడ్డి, గడ్డం రమేష్, కళాకారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లోంక రామేశ్వర స్వామి కళ్యాణం

**సూర్య-కథలాపూర్**



మండలంలోని పోతారాం గ్రామంలోని లోంక రామేశ్వర స్వామి వారి కళ్యాణం బుదవారం అంగరంగ వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య స్వామి వారిని పూలతో అలంకరించి స్వామి వారికి ఘనంగా కళ్యాణ మహోత్సవం ను నిర్వహించారు. అనంతరం భక్తులు దేవున్ని దర్శించుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచు ధర్మపురి జలంధర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మాజీ ఎంపీటీసీ పులి శిరీష, పులి హరి ప్రసాద్, సిరికొండ కవిత, శేఖర్, సిరికొండ రాములు, సల్లం జలంధర్, ముస్కెం లక్ష్మణ్, గొర్ల రామకృష్ణ, సునవాత్ జక్కు నాయక్, రాగుల సాయన్న, చీరవేణి రెడ్డి, బుర్ర మనోజ్, బానోత్ రాములు, ఇంద్రాల శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## మజ్జిగ ప్యాకెట్ల పంపిణి

**సూర్య, వీణవంక**



శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ వెంకటరమణ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ వారి ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ ప్యాకెట్లను బుధవారం పంపిణీ చేశారు. వీణవంక, నర్సింగాపూర్, ఘన్ముకుల గ్రామాలతో పాటు ఆయా గ్రామాల్లో సుమారు 1600 మజ్జిగ ప్యాకెట్లను శివాలయంకు వచ్చే భక్తులకు దాహం తీర్చేందుకు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అందజేయడం జరిగిందని ప్రొఫెసర్ రాజశేఖర్ తెలిపారు.

## వైభవంగా దుబ్బరాజన్న ఆలయంలో శివరాత్రి వేడుకలు

**సూర్య, సారంగపూర్**



జగిత్యాల జిల్లాలోనే ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా శివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఉదయం నాలుగు గంటల నుండే భక్తులు క్యూ లైన్‌లో నిల్చొని స్వామివారి దర్శించుకుని మోక్కులు చెల్లించుకున్నారు. స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, నిలువెత్తు బంగారం, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి కుటుంబ సమేతంగా స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు స్వామివారి శాలువా కప్పి, చిత్రపటం అందించారు. అలాగే జగిత్యాల జెడ్పీ సీఈఓ గౌతమ్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ, జగిత్యాల డిఎస్పి రఘు చందర్ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. జగిత్యాల జిల్లా నుండి కాక ఆదిలాబాద్,పెద్దపెల్లి జిల్లా నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మూడు రోజుల అత్యంత వైభవంగా జరిగే మహాశివరాత్రి వేడుకల్లో మొదటిరోజు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సారంగా ఎస్సై దత్తాత్రి



ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి అనూష ఫౌండర్ ట్రస్ట్ పోరండ్ల శంకరయ్య, ఆలయ అధికా రులు భక్తులు పాల్గొన్నారు.

## శివాలయాలను దర్శించుకున్న మాజీ మున్సిపల్ చైర్ పర్సన్

**సూర్య జగిత్యాల అర్బన్**



మహాశివరాత్రి పర్వదిన సందర్భం గా జగిత్యాల రూరల్ మండలం పొలాస సహస్ర లింగల దేవాలయంలో తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ పద్మజ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం జగిత్యాల పట్టణంలో శ్రీ గుట్ట రాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఎన్నికల నియామవళిని తప్పనిసరిగా పాటించాలి

- పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**సూర్య, రాయికల్**



ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద,పోలీస్ స్టేషన్ లో వద్ద బి ఎన్ ఎన్ ఎస్ యాక్ట్, (144) సెక్షన్ అమల్లో ఉంటుందని,ఎవరైనా సరే ఎన్నికల నియమవళిని తప్పనిసరి సరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు.రాయికల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల (బాలుర) పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలని పోలింగ్ కేంద్రాలలో సిబ్బందికి కలెక్టర్ సూచనలు చేశారు.పోలింగ్ నిర్వహణ కోసం పూర్తి స్థాయిలో అన్ని ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల నియమవళిని తప్పనిసరి సరిగా పాటించాలని, లేనియెడల చట్టపరమైన శిక్షార్హులు అవుతారని తెలిపారు.ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహణ జరుగుతుందని,ప్రతి ఒక్క పట్టభద్రులు, ఉపాధ్యాయులు టీచర్స్ తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకువాలి తెలిపారు.కలెక్టర్ వెంట ఆర్డీవో జీవాకర్ రెడ్డి,తహసీల్దార్ ఎంఎవి ఖయ్యూమ్,మండల పరిషత్ అధికారిని సుష్మ,ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోటేశ్వరస్వామి సన్నిధిలో ప్రభుత్వ విప్ అడ్లూరి

**సూర్య, వెల్గటూర్**





మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం ప్రభుత్వ విప్,ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శ్రీ పార్వతి కోటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో కాంతరెడ్డి,అర్చకులు విప్‌కు పూర్ణకుభంతో స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు విప్ తో ప్రతేక పూజలు జరిపించారు. వేదమాంత్రోచ్చారణల మధ్య ఆశీర్వచనం చేసి, శాలువాతో సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో శైలెందర్ రెడ్డి, పూదరి రమేష్,సందీప్ రెడ్డి, మెరుగు మురళి గౌడ్, వెంకటేష్, శ్రీకాంత్ రావు,ఈవో కాంతరెడ్డి, అర్చకులు సంజీవ్, నాగరాజు, శంకరయ్య పాల్గొన్నారు.

# శైవక్షేత్రాల్లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతుల అభిషేకాలు

**సూర్య-గోదావరిఖని**

మహాశివరాత్రి సందర్భంగా రామగుండం నియోజకవర్గంలో శివరాత్రి ఉత్సవాలు అంగరంగా వైభవంగా జరిగాయి. ఇక్కడి శైవక్షేత్రాలన్ని బుధవారం తెల్లవారుజాము నుంచే శివనామస్మరణలతో మార్మోగగా, లింగేశ్వరుడికి పంచామృతాలతో స్థానిక శాసనసభ్యులు మక్కా సింగ్ రాజ్ ఠాకూర్, ఆయన సతీమణి మనాలి ఠాకూర్ అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు చేశారు. శివాలయాలన్ని భక్తులతో కిక్కిరిసిపోయాయి. పట్టణంలోని ఐబి కాలనీ కాశీ విశ్వేశ్వరాలయం ప్రధాన అర్చకులు వొజ్జల వెంకటేశ్వరాశర్మ ఎమ్మెల్యే దంపతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జనగామ శివాలయం లో ఎమ్మెల్యే దంపతులతో పాటు రాష్ట్ర కనీస వేతనాల సలహా





మండలి చైర్మన్ బి. జనక్ ప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా పాలకుర్తి మండలం బుగ్గ రామ లింగేశ్వర స్వామి ఆలయంలో కూడా రాజ్ ఠాకూర్ దంపతులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అయోధ్య సింగ్ లింగేశ్వరుడికి అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా సత్య సాయి సేవ సమితి ఆద్వర్యంలో బుగ్గ రామ లింగేశ్వర స్వామి ఆలయానికి వచ్చిన భక్తులకు ఎమ్మెల్యే పండ్లు పంపిణీ చేశారు. అలాగే పట్టణంలోని కోదండ రామాలయంలోని శివాలయంలో కూడా రాజ్ ఠాకూర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపవాసాలు, జాగరణలతో ఎంతో భక్తి శ్రద్ధలతో ఆ మహా శివున్ని కొలిచే పర్వదినం మహా శివరాత్రి అని అన్నారు. ప్రజలందరిపై ఆ మహా దేవుని కృపా కటాక్షాలు ఉండాలని ప్రార్థించారు. సమస్త భక్త జనకోటికి మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

## మంథనిలో మహా శివరాత్రి శివమయం

**- అశేష భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు**

**- గోదావరి తీరంలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు**

**సూర్య మంథని**



మంత్రపురిగా ప్రసిద్ధిగాంచిన మంథని పట్టణంలోని శివాలయాలు బుధవారం మహాశివరాత్రి పర్వదినం రోజున భక్తులతో కిటకిటలాడాయి. పవిత్ర గోదావరి నది తీరంలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు మొదట శ్రీ గౌతమేశ్వర స్వామి ని దర్శించుకుని పట్టణంలోని శ్రీ ఓంకారేశ్వర స్వామి, భిక్షేశ్వర స్వామి, శిలేశ్వర-సిద్దేశ్వర స్వామి ఆలయాల్లో స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం 5 గంటల నుండి భక్తుల సందర్శనతో ఆలయంలో పండుగ వాతావరణం నెలకొంది. అలాగే శ్రీ సురాబండేశ్వర స్వామి, శ్రీరామ లింగేశ్వర స్వామి ఆలయాల్లో భక్తులు అభిషేకం చేసుకున్నారు. జూనియర్ కళాశాల వద్ద అనాదిగా కొలువుతీరిన రాజరాజేశ్వర స్వామి శివలింగం వద్ద, కొత్తగా వెలసిన భోయ లింగం వద్ద భక్తులు పూజ నిర్వహించారు. సాయంత్రం శివ పార్వతుల కళ్యాణ మహోత్సవానికి ఆలయాలను మామిడి తోరణాలతో అలంకరించి కళ్యాణ ఏర్పాట్లు చేశారు.



అలాగే రాత్రి 12 గంటలకు శంకరునికి ఎంతో ప్రీతిపాత్రమైన నిషిదళ కార్యక్రమానికి భక్తులు అంతే సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందు వల్ల ఆలయాల వద్ద పోలీసులు భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు.

## కన్నుల పండువగా ఆదివరాహస్వామి కళ్యాణం

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని స్వయంభూ ఆదివరాహస్వామి క్షేత్రం ఆవరణలోని కళ్యాణ మండపంలో స్వామి వారితో భూదేవి, శ్రీదేవిల కళ్యాణ వేడుక బుధవారం కన్నుల పండువగా నిర్వహించారు. స్వామి వారి శ్రవణ నక్షత్రం రోజున ప్రతి నెలలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో మాస కళ్యాణం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శివరాత్రి పర్వదినం రోజున ఆదివరాహస్వామి కళ్యాణ కార్యక్రమం ప్రత్యేకతను సంతరించుకుంది. స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని వేద మంత్రాలతో సంప్రదాయ పద్ధతిలో పురోహితులు రామానుజం, హర్షలు నిర్వహించారు. స్వామి వారి కళ్యాణ వేడుకలో పాల్గొన్న భక్తులకు స్వామి వారి శేష వస్త్రాలు, తలంబ్రాలు, అక్షింతలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామి కళ్యాణ వేడుకలో అధిక సంఖ్యలో భక్తజనులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్స్ 1278 ఓటర్లు... టీచర్స్ 12 ఓటర్లు...

**- పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన తహసీల్దార్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గ్రాడ్యుయేట్స్, టీచర్స్‌కి సంబంధించి ఎమ్మెల్సీ ఎన్నికల కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మండలంలో గ్రాడ్యుయేట్స్ 1278 ఓటర్లు, టీచర్స్ 12 ఓటర్లు ఉన్నారు. రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని బుధవారం రామగిరి తహసీల్దార్ పి.సుమన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కె.మహేష్ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మహ శివరాత్రి వేడుకలు

**- భక్తులతో నిండిపోయిన ఆలయాలు**

**- ఘనంగా శివ కల్యాణ మహోత్సవం**

**సూర్య-సుల్తానాబాద్**



మండలం లోని పలు శివాలయాలలో, పట్టణంలోనీ గుడుమిట్టపల్లి పురాతన రాజరాజేశ్వర స్వామి ఆలయంతో పాటు సుల్తానాబాద్ శివాలయం, పూసల శంభుని ఆలయంలో మహా శివరాత్రి పర్వదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తుల శివనామస్మరణతో ఆలయాలు మారుమ్రోగాయి. మహాశివుని దర్శనం కోసం ఉదయం నుండి భక్తులు ఆలయాలకు పోటెత్తారు. పలు ఆలయాల్లో మహిళలు, భక్తులు శివునికి అభిషేకం చేసి దీపారాధన, గోగిపూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక శివాలయంలో వేద బ్రాహ్మణులు వల్లకొండ మహేష్, వల్లకొండ రమేష్ మంత్రోచ్చారణల మధ్య పార్వతి పరమేశ్వరులకు కళ్యాణం నిర్వహించారు. శివ కళ్యాణ మహోత్సవాన్ని కనులారా తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు.పలు ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అల్లెంకి సత్యనారాయణ దంపతులు, పూసల ఆలయ కమిటీ చైర్మన్ వేగోలాం శంకర్, ఆలయ కమిటీ సభ్యులు, దూడం లింగ మూర్తి, గందే రాజు, న్యాతరి శ్రీలత, మాజీ కౌన్సిలర్ పారుపల్లి జ్ఞానేశ్వర్ గణపతి,సీనియర్ జర్నలిస్ట్ సామల హరికృష్ణ, సాదుల సుగునాకర్, కొమురవెల్లి భాస్కర్ అల్లెంకి అరుణ్ కుమార్‌లతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో ని శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవాలయంలో, సెంటినరీ కాలనీలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో, ఎస్ అండ్ పిసి కార్యాలయం ఆవరణలో గల శ్రీ శ్రీ శ్రీ త్రయంబకేశ్వర ఆలయంలో, బేగంపేటలో గల ఆలయంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు జరిగాయి. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకం, హోమం, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. వేకువ జామున స్వామి వారికి అభిషేకం చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. శివాలయాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వివిధ పూజలు నిర్వహించారు.

## రెస్క్యూ సిబ్బంది చొరవతో...ఇబ్బంది నుంచి తప్పించుకున్న బాలుడు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 జిఎం కార్యాలయంలో క్వాలిటీ విభాగంలో క్లర్కుగా పనిచేస్తున్న నాగరాజు కుమారుడి ఎడమ చేతి వేలు అనుకోకుండా తలుపు గొల్లెములో ఇరుక్కోవడం జరిగింది. దానిని తీయడం కొరకు గోదావరిఖని లోని అన్ని హాస్పిటల్స్‌ను సంప్రదించగా, వారు ఎవరు దాని తీయుటకు అంగీకరించలేదు. అప్పుడు ఓసీపీ-2 ప్రాజెక్ట్ ఆఫీసర్ సిహెచ్. వెంకటరమణ, క్వాలిటీ డిజిఎం బీవీ సత్యనారాయణని సహాయం కోరగా వారు వెంటనే స్పందించి ఆర్జీ-2 డివిజన్ రెస్క్యూస్టేషన్ ఇంచార్జ్ మాధవరావుకి విషయం తెలియచేసారు.స్పందించిన రెస్క్యూ టీం చాలా చాకచక్యంగా వేలు నుంచి ఆ గొళ్ళెమును తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా రెస్క్యూ టీంను ఓసీపీ-2 ప్రాజెక్ట్ ఆఫీసర్ సిహెచ్.వెంకటరమణ, క్వాలిటీ డిజిఎం బీవీ సత్యనారాయణ, అసిస్టెంట్ మేనేజర్ సత్యనారాయణలు అభినందించారు.

## వేలాల మల్లికార్జున స్వామి ఆలయంలో సీపీ ప్రత్యేక పూజలు

**సూర్య-గోదావరిఖని**



మహాశివరాత్రిని పురస్కరించుకుని బుధవారం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు వేలాల మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బందోబస్త్ ఏర్పాట్ల గురించి ఆరా తీశారు. మల్లన్న దర్శనం చేసుకున్న భక్తులు ఆధ్యాత్మిక అనుభూతితో ఆనందంగా ఇంటికెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా వేలాల జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రభుత్వ శాఖ ల సమన్వయం తో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులు బోనాలు సమర్పించే సమయంలో వంట చేసుకున్న పొయ్యిలను వంట అయిపోగానే వెంటనే ఆర్పి వేయాలని కోరారు. చుట్టూ ఎండిన గడ్డి, చెట్లు ఉండడం ద్వారా అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరడం జరుగుతుందని తెలిపారు. సీపీ వెంట మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్, కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, జైపూర్ ఏసీపీ ఏ.వెంకటేశ్వర్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, సీఐ వేణు చందర్, ఆర్ఐ సంపత్, ఎస్ఐ శ్రీధర్ ఉన్నారు.

## కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణం

**సూర్య- పెద్దపల్లి రూరల్**



మహా శివరాత్రి పురస్కరించుకుని మాజీ సర్పంచ్ సిలారపు సత్యం అధ్వర్యంలో మండలంలోని కొత్తపల్లి సోమలింగేశ్వర ఆలయంలో వేద మంత్రోచ్చారణల మధ్య కన్నుల పండుగగా శివపార్వతుల కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం నుండే భక్తులతో శివాలయాలు శివ నామస్మరణతో మారుమోగాయి. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శివ నామస్మరణతో మారు మ్రోగిన ఆలయాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని శివాలయాలు మహాశివరాత్రి సందర్భంగా శివనామస్మరణతో మారుమ్రోగాయి.కాల్వ శ్రీరాంపూర్ మండలంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పలు ఆలయాలు భక్తుల తో కిటకిటలాడాయి. మహాశివరాత్రి సందర్భంగా ఆలయాలను సుందరంగా అలంకరించారు.మండల కేంద్రంలోని భవాని సహిత సిద్దేశ్వర ఆలయం, శ్రీ వెంకటశ్వర హరి హర క్షేత్రం, జగత్ మహాముసీశ్వర ఆలయం, శ్రీ మార్కండేయ ఆలయంతో పాటు ఆయా గ్రామాల్లోని దేవాలయాలు భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పుణ్య స్థానాలు ఆచరించి శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక పూజలు, బిల్వార్చన నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయంలో భక్తులు బారులు తీరారు. భక్తులు శివునికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించి జాగారం చేశారు. రాత్రి 12 గంటల సమయంలో లింగోద్భవ కాలంలో శివునికి రుద్రాభిషేకం నిర్వహిస్తున్నట్లు ఆలయాల అర్చకులు తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## శివ నామస్మరణతో మార్మోగిన ఆలయాలు

**సూర్య ఎలిగేడు**



హరహర మహాదేవ 'శంభోశంకర' అంటూ సాగిన శివనామస్మరణతో శైవక్షేత్రాలు మార్మోగాయి. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా బుధవారం మహాశివరాత్రి వేడుకలు కన్నుల పండుగగా సాగా యి. వేలాదిగా తరలివచ్చిన భక్తులతో శైవ క్షేత్రాలు కిక్కిరిసిపోయాయి. వేకువ జామునుంచే పుణ్యస్నానాలు ఆచరించి త్రినేత్రుడిని దర్శించుకు న్నారు.రుద్రాభిషేకాలు, శివపార్వతుల కల్యాణం, లింగోద్భవ పూజలు నిర్వ హించారు. ఉపవాస దీక్షలు చేపట్టి రాత్రంతా జాగరణ చేశారు. దర్శనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు త్రాగునీరు, అన్న ప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తరపున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

## - మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. మండలంలోని గంగారం గ్రామంలో మూడు మండలాల స్థాయి ఎమ్మెల్యే టికెట్ కప్పు జరుగగా బుధవారం ఓదెల మండలం నాంసానిపల్లి మండలంలోని గంగారం గ్రామానికి చెందిన రెండు టీములు ఫైనల్లో తలపడగా గంగారం విన్నర్ గెలిచింది. ఈ రెండు టీములకు విన్నర్ గా గెలిచిన గంగారం టీంకు పదివేల తో పాటు క్రికెట్ కప్, రన్నర్ గా గెలిచిన నాంసాంపల్లి టీంకు 5000 రూపాయలతో పాటు క్రికెట్ కప్ ను సారయ్య గౌడ్ అందజేశారు. అదేవిధంగా



బెస్ట్ మేడి ప్రవీణ్ గంగారం, బెస్ట్ బౌలర్ రాజ్ కుమార్ నాంసాన్ పల్లి, మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్ ముదురుకోళ్ల రాజకుమార్ గంగారం, బెస్ట్ కీపర్ ఎండి హజారుద్దీన్ గంగారం వారికి షీల్డ్ లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు నా వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఈద సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజన వేనసదయ్య, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, మాజీ ఉప సర్పంచ్ గుడ్ల సంపత్, సింగిల్ విండో డైరెక్టర్ ముస్కు శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్, నాయకులు రేకుల రఘు, మేడి అశోక్, నేదురు రమేష్, కూస సతీష్,ఎండి రహీం ఖాన్, ఆవుల తిరుపతి,యాట తిరుపతి, కొనుకటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

## - సైకిల్ ను ఢీ కొట్టిన టాటా ఏసీ ట్రాలీ - జూలపల్లిలో ఘటన

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తీవ్రంగా గాయాల బారిన పడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. శివ రాత్రి పర్వదినం వేళ మృతుని కుటుంబంతో పాటు గ్రామంలో విషాదచాయలు నెలకొన్నాయి. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కమాన్ పూర్ మండల కేంద్రం నుంచి యైటింక్లైన్ కాలనీకి వెళ్తున్న టాటా ఏసీ ఆటో ట్రాలీ వాహనం జూలపల్లి గ్రామంలోని మల్లిఖార్జున నగర్ మూలమలుపు వద్ద సైకిల్ పై ఇస్త్రీ బట్టలతో ఎదురుగా వస్తున్న బొడ్డుపల్లి రాయమల్లు(51) అనే వ్యక్తిని ఢీకొంది. ఈ ప్రమాదంలో రాయమల్లు శరీరంలోని పలు చోట్ల తో పాటు తలకు బలమైన గాయమైంది. ప్రమాద విషయం తెలుసుకుని సంఘటన స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు చికిత్స కోసం గోదావరిఖని లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు సూచించారు. ఈ మేరకు మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని వెల్లడించారు. మృతుడికి భార్య కనకమ్మ, కుమారుడు పూర్ణచందర్, కుమార్తెలు స్వప్న, రజితలు ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కమాన్ పూర్ ఎస్ఐ కొట్టె ప్రసాద్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. బుధవారం పెద్దపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో రాయమల్లు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు.

# కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణం

## - భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

**సూర్య -పెద్దపల్లి రూరల్**



మహా శివరాత్రి పురస్కరించుకుని మండలం లోని అన్ని గ్రామాల్లో వేద మంత్రోచ్ఛారణల మధ్య కన్నుల పండుగగా శివపార్వతుల కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం నుండే భక్తులతో శివాలయాలు శివ నామస్మరణతో మారుమోగాయి. ఉదయము శివ లింగానికి పాలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ మూర్తులను ఆరు బయట నుంచి భక్తుల మధ్యలో వేదమంత్రాల తో కల్యాణం జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాగనేడు గ్రామంలోని స్వయంభు నాగలింగేశ్వర స్వామి ఆలయంలో అంగ రంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ దంపతు లు, ఏసీపి గజ్జి కృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# శివ నామ స్మరణతో మార్మోగిన ఆలయాలు

## - ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

**సూర్య జగిత్యాల**





జగిత్యాల జిల్లాలో మహా శివరాత్రి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుండే శివాలయాల్లో దర్శనం కోసం భక్తులు క్యూ లైన్ లలో వేచి చూశారు. రోజంతా ఉపవాస దీక్షలో ఉండి సాయంత్రం ఇండ్లలో గండ దీపాలు వెలిగించి కందమూలాలు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. జిల్లా కేంద్రంలోని గుట్ట రాజేశ్వర స్వామి దేవస్థానం, మార్కండేయ దేవాలయం, శివ వీధిలోని పురాతన శివాలయం, వాణి నగర్ లోని ధర్మశాల, అరవింద్ నగర్ లోని అభయాంజనేయ స్వామి దేవాలయం, జగిత్యాల రూరల్ మండలం పొలాస లోని పొలాస్తేశ్వర ఆలయం, వేయి స్థంబాల గుడి, వెల్గటూరు మండల కేంద్రంలోని పార్వతి కోటేశ్వరాలయం, సారంగాపూర్ మండలం పెంబట్ల లోని శ్రీ దుబ్బ రాజేశ్వరాలయం, బీర్పూర్ మండలం తుంగూరులోని గుట్ట రాజేశ్వర స్వామి దేవాలయం, రాయికల్ మండలం కొత్తపేటలోని నాగాలయం, బుగ్గారం మండల కేంద్రంలోని సాంబశివ నాగేశ్వరాలయంతో పాటు జిల్లాలోని ప్రముఖ దేవాలయాల్లో భక్తుల రద్దీ కొనసాగింది. స్వామివారికి ప్రీతీపాత్రమైన అభిషేకం, కోడెమొక్కులు, గండ దీపం, కుంపటి, గంట, గదాశూలం, నిలువెత్తు బంగారం వంటి మొక్కులు చెల్లించుకున్నారు. రాత్రి జాగారం కోసం భక్తులు సమాయత్తం అయ్యారు. రాత్రంతా తమ సమీపం లోని శివాలయాల్లో శివ నామ స్మరణ చేస్తూ గడపనున్నారు. ఈ మేరకు ఆలయాల్లో ఏర్పాట్లు చేశారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



ముత్తారం మండలం లక్కారం గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ, రేకుర్తి కంటి ఆస్పత్రి వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం ద్వారా 30 మందికి ఆపరేషన్ చేయించడం జరిగింది. వారిని బుధవా రం ఉచిత బస్సు రవాణా కల్పించి లక్కారం గ్రామానికి తీసుకెళ్తుండగా కల్వచెర్ల గ్రామం వద్ద కలవడం జరిగింది. లయన్స్ క్లబ్ అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్,డైరెక్టర్ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, వారిని పలకరి స్తూ ఆపరేషన్ జరిగిన విధానాన్ని, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ చేయించుకున్న వారికి లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అబ్బు కేశవరెడ్డి బ్రెడ్ ప్యాకెట్స్ అందజేశారు. అనంతరం ఆపరేషన్ చేయించు కున్న వారు మరియు వారి కుటుంబ సభ్యులు అన్ని వసతులు ఉచితంగా కల్పించి కంటి ఆపరేషన్ చేయించిన లయన్స్ క్లబ్ సభ్యులకు మరియు రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ కొండ వేణు మూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేష్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి, లయన్స్ క్లబ్ సభ్యులు ఆసం తిరుపతి, పరంకుశం శ్రీనివాస చారి, తీగల శ్రీధర్, మాజీ ఎంపీటీసీ మెట్టు కిష్టయ్య, రెండ్ల కుమారస్వామి, తాటి రవీందర్, బండి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ పోలీస్ అనిపించుకున్న రాజు

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని పెంబట్ల దుబ్బ రాజన్న స్వామి జాతరలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ రాజు తన మానవత్వాన్ని చాటుకున్నారు. దుబ్బ రాజన్న స్వామి దర్శనానికి వచ్చిన ఓ వికలాంగుడు దర్శనం చేసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గమనించిన హెడ్ కానిస్టేబుల్ రాజు ఆ వ్యక్తి దర్శనం చేసుకోవడానికి వీలు లేని విధంగా ఉండడంతో ఇది గమనించిన హెడ్ కానిస్టేబుల్ రాజు చంటి పిల్లోడు గా భుజాలపై వికలాంగుడికి ఎత్తుకొని దేవుడి దర్శనం చేయించారు. మానవత్వంతో అతని పక్కకు వెళ్లి, ఆ వికలాంగుని భుజాలపై ఎత్తుకొని స్వామి దర్శనానికి తీసుకెళ్లారు. ఈ సహాయం వలన ఆ వ్యక్తి ఎంతో ఆనందంతో స్వామి దర్శనాన్ని పొందగలిగాడు. అక్కడ ఉన్న స్థానికులు శభాష్ పోలీస్ అంటూ మెచ్చుకున్నారు.

# యాభై వేల చెక్కు అందజేత

**సూర్య ఎలిగేడు**




ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కవ్వంపల్లి అనిల్ ఇటీవల మరణించగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి 50,000/- వేల రూపాయల చెక్కును అనిల్ కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉండి ఆదుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి నియోజకవర్గం బీ ఆర్ ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాటు పూర్తి

**సూర్య ఎలిగేడు**



ఉమ్మడి నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్,మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టీచర్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పెద్దపెల్లి జిల్లా ఎలిగేడు మండల తాసిల్దార్, ఎంపీడీవో భాస్కర్ రావు అన్నారు. ఎలిగేడు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు పరిశీలించారు. గురువారం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలిగేడు మండలంలోని 882 మంది పట్టభద్రులు 13 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని తెలిపారు.వీరి వెంట ఎంపీ ఓ, పాఠశాల హెడ్మాస్టర్, పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

# భక్తులకు అల్పాహార వితరణ లో పాల్గొన్న కొత్త శ్రీనివాస్

**సూర్య మంథని**



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మంథని మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంటరి రాజు ఆధ్వర్యంలో గోదావరి నదికి వెళ్ళే భక్తులకు బస్ డిపో సమీపంలో ఏర్పాటు చేసిన అల్పాహార, మజ్జిగ వితరణ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ పాల్గొన్నారు. భక్తులకు అల్పాహారం, మజ్జిగ అందజేశారు. రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శ్రీపాద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు అల్పాహార వితరణ కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి బండ కిషోర్ రెడ్డి, నాయకులు పేరవేన లింగయ్య, వోడ్నాల శ్రీనివాస్, గుండా పాపారావు, మారుతి గౌడ్, శైలెందర్, సాయి తేజ, పెరుగు తేజ, సాయి, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సోమలింగేశ్వర ఆలయంలో శివపార్వతుల కళ్యాణం

**సూర్య - పెద్దపల్లి రూరల్**



# పంచాయతి కార్మికుల జీతాలు చెల్లించాలి

**సూర్య, హుజురాబాద్**

పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల జీతాలను వెంటనే చెల్లించాలని సిఐటియు నాయకులు కొప్పుల శంకర్ అన్నారు. బుధవారం హుజురాబాద్ లో గ్రామ పంచాయతి ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించకుంటే దశల వారీగా ఆందోళన పోరాటాలకు సన్నద్ధమవుతామని, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఒకటవ తేదీ నుండి పదవ తేదీలు నేరుగా గ్రామపంచాయతీ కార్మికులకు వారి అకౌంట్ లో జీతాలు చెల్లించాలని, ఇప్పటికి నవంబర్ నుండి జిల్లా వ్యాప్తంగా అనేక




గ్రామాలలో రెండు నుంచి ఐదు నెలల వరకు వేతనాలు పెండింగ్ ఉన్నాయని, వివిధ మండలాల నుండి హాజరై పాల్గొన్న మండల నాయకులు తెలిపారని, కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత, పర్మనెంట్, కనీస వేతనం చెల్లించాలని, సంవత్సర కాలం దాటుతున్న పరిష్కారం కాలేదని అన్నారు. ఒక్క పైసా కూడా భారం పడని మల్టీ పర్పస్ విధానాన్ని ఇప్పటి వరకు కూడా రద్దు చేయలేదని, లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వానికి క్షేత్రస్థాయిలో పనిచేసే పంచాయతీ సిబ్బంది తక్కువ వేతనాలు కూడా ఇచ్చేందుకు నెలనెలా చెల్లించకుండా పంచాయతి కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, ఇది ఎంత వరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రవీందర్ రావు, ఎలుకపెల్లి సారయ్య, మహంకాళి కొమురయ్య, కాశిపాక శంకర్, వడ్లూరి లక్ష్మీనారాయణ, మొలుగూరి ప్రేమ్ కుమార్, గంధసిరి సంపత్, సమ్మయ్య, చంద్రయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

## - పట్టభద్రుల ఐదు, టీచర్స్ ఒకటి పోలింగ్ కేంద్రాలు

**సూర్య, హుజురాబాద్**

కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు హుజురాబాద్ పట్టణంలో ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేశారు. గురువారం ఉదయం 8 సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరగడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. బుధవారం పోలింగ్ కేంద్రమైన బాలికల పాఠశాలలో ప్రిసైడింగ్ అధికారులు తమకు కేటాయించిన గదులను ఏర్పాట్లు పరిశీలించారు. ఎన్నికల సిబ్బంది పోలింగ్ కు అవసరమైన ఏర్పాట్లను చేసుకున్నారు. పోలింగ్ ఏజెంట్ల నుండి వివరాలను తీసుకున్నారు.



పోలింగ్ కేంద్రాన్ని హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. హుజురాబాద్ టౌన్ సిఐ జి.తిరుమల్ గౌడ్ పోలీస్ సిబ్బంది తో బందోబస్తు పరిశీలించారు. హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య బాలికల పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి వారికి కావాల్సిన ఏర్పాట్లను పరిశీలించి ఎలాంటి అసౌకర్యం ఓటర్లకు ఉండరాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఐదు పోలింగ్ బూతులు ఉండగా టీచర్స్ ఎమ్మెల్సీ కోసం ఒక పోలింగ్ బూత్ ను ఏర్పాటు చేశారు. హుజురాబాద్ లో మొత్తం పట్టభద్రుల ఓట్లు 4793 ఉండగా టీచర్స్ ఎమ్మెల్సీ కోసం టీచర్ల ఓట్లు 278 ఉన్నాయి. గురువారం ఉదయం పోలింగ్ ఏజెంట్ల మధ్య మాక్ పోలింగ్ నిర్వహించి ఎనిమిది గంటలకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని కమిషనర్ సమ్మయ్య తెలిపారు.

# వైభవంగా శివపార్వతుల కల్యాణం

## - మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య గంగాధర**

గంగాధర మండలం కొండన్నపల్లి -న్యాల కొండన్నపల్లి గ్రామ శివారులో సహస్ర లింగేశ్వరస్వామి దేవాలయంలో శివపార్వతుల కళ్యాణం వైభవంగా జరిగింది. గున్నాల చారిటబుల్ ట్రస్ట్ వాస్తవ అధ్యక్షులు గున్నాల రాజశేఖర్ లక్ష్మీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం నుంచి దేవాలయంలో మండలంలోని వేల సంఖ్యలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులను చెల్లించుకున్నారు.ఈ మహా శివరాత్రి సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేయబడిన



వేంకటేశ్వరాలయంతో పాటు అమ్మవార్ల,నూతన దవజస్థంభాలను కుడా భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని పూజలు నిర్వహించారు.మహా శివరాత్రి సందర్భంగా స్వామివారికి అభిషేకంలో చొప్పదండి శాసనసభ్యులు మెడిపల్లి సత్యం, గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్, కొండన్నపల్లి తాజా మాజీ సర్పంచి రేండ్ల జమున శ్రీనివాస్,రేండ్ల రాజిరెడ్డి, కళింగ శేఖర్,తిరుమల రావు,గ్రామ మాజీ ఉప సర్పంచ్ నిమ్మనవేణి ప్రభాకర అంజి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లలతో ఏర్పాటు చేసిన భరతనాట్య కూచిపూడి నాట్యాలు భక్తులను ఎంతోగానో అలరించాయి.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**సూర్య, వీణవంక**



ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ టీచర్స్, గ్రాద్యుయేట్స్ స్థానాలకు గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. ఆయా ఉమ్మడి జిల్లాల పరిధిలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ అండ్ కలెక్షన్స్ సెంటర్ల నుంచి పోలింగ్ సిబ్బందికి బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇతర ఎన్నికల సమాగ్రిని అందజేశారు. వీణవంక మండల కేంద్రంలోని హైస్కూల్ ఆవరణంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికలకు 3 బూతులు, 12 మంది సిబ్బందితో పాటు పోలీస్ సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. ఎస్ఐ తిరుపతి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటులో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలు

### - భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు

**సూర్య, హుజురాబాద్**



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని హుజురాబాద్ పట్టణంలో భక్తులు మహాశివరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. హుజురాబాద్ పట్టణంలోని ప్రతాపవాడ శివాలయంలో, పాతవాడ శివాలయంలో భక్తులు భారీ సంఖ్యలో హాజరై శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతాపవాడ శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బుధవారం అర్ధరాత్రి లింగోద్భవం వేడుకలు భక్తుల మధ్య కన్నుల పండుగగా జరిగింది. శివుడిని దర్శించుకోవడానికి భక్తులు భారీ సంఖ్యలో రాగా వారికి కావలసిన ఏర్పాట్లను దేవాలయ ధర్మకర్తల మండలి నిర్వహించింది. శివరాత్రిని పురస్కరించుకొని ప్రత్యేక సంస్కృతి కార్యక్రమాలు, భజన కార్యక్రమాలు, ఒగ్గు కథ ఏర్పాటు చేశారు. శివాలయానికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి. ప్రణవ్ బాబు సందర్శించి శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాటు చేశారు.

## శివనామ స్మరణతో మార్మోగిన ఆలయాలు

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలో మహాశివరాత్రి సందర్భంగా శివాలయాలు కిటకిటలాడాయి. జమ్మికుంట పట్టణంలోని బొమ్మల గుడితో పాటు ఆ బాది జమ్మికుంటలోని అతి పురాతనమైన రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. మహాశివరాత్రి సందర్భంగా ఉదయం నాలుగు గంటల నుండి శివయ్య దర్శనానికి భక్తులు బారులు తీరారు స్వామి వారికి నవవిధ అభిషేకలతో పాటు అర్చనలు చేయించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. వేలాది మందిగా తరలివచ్చిన భక్తులకు అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు రెండు ఆలయాలలో భారీకేడ్లు ఏర్పాటు చేసి క్యూ పద్ధతి ద్వారా దర్శనం కల్పించారు.అభిషేకాలు దర్శనానంతరం అర్ధరాత్రి లింగోద్భావ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు,పలువురు కాంగ్రెస్ నాయకులు,అన్ని పార్టీల నాయకులు,పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ జరిపారు.

## పలు ఆలయాల్లో ఘనంగా శివరాత్రి వేడుకలు

**సూర్య కొత్తపల్లి**

కొత్తపల్లి మండలంలోని పలు గ్రామాలలో శివాలయాలలో ఘనంగా శివరాత్రి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆలయాలను ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా శివరాత్రి వేడుకలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలంలో శివరాత్రి పర్వదిన వేడుకలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని పెద్ద పాపాయ్యపల్లి, సిర్సపల్లి, చెల్పూర్, కందుగుల, ధర్మరాజు పల్లి, పోతిరెడ్డి పేటతో పాటు పలు గ్రామాల్లోని శివాలయాల్లో వేద పండితులు అర్చనలు,అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయాల ఆవరణలో శివ కళ్యాణ మహొూత్సవాలను నిర్వహించారు. వేద పండితులు ఈ ఘట్టాన్ని కన్నుల పండుగగా జరిపారు. భక్తులు భక్తిశ్రద్ధలతో తిలకించారు. శివనామ స్మరణలతో ఆలయాలు మారుమ్రోగాయి. భక్తులు స్వామి వారిని దర్శించుకుని తరించారు.

## మహా శివరాత్రి సందర్భంగా కొమ్మిడి రాకేష్ రెడ్డి దంపతుల ప్రత్యేక పూజలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం నర్సింగాపూర్, వీణవంక, మల్లారెడ్డిపల్లి, చల్లూరు, మామిడాల పల్లి, శ్రీరాముల పేట శివాలయాలలో మహాశివరాత్రి పర్వదిన వేడుకలు అంగరంగవైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలలో కొమ్మిడి మంజుల - రాకేష్ రెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరి వెంట మార్కెట్ డైరెక్టర్లు శ్రీపతి రెడ్డి, సునీల్, మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు కొండల్ రెడ్డి, యూత్ ఉపాధ్యక్షులు సతీష్, సోయల్, లక్ష్మణ్, గడ్డం కుమార్, కొండల్ రెడ్డి, లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, మధుసూదన్, జగదీశ్వర్ రెడ్డి, కిరణ్, అనిల్, అన్నయ్య, శ్యామ్, అజయ్, సందీప్, విద్యాసాగర్, రాజు, కృష్ణ, శ్రీను, శ్రావణ్ పాల్గొన్నారు.

## మొక్కలు చెల్లించుకున్న ఎమ్మెల్యే అభిమాని

**సూర్య గంగాధర**



చొప్పదండి శాసనసభ్యులుగా మేడిపల్లి సత్యం కాంగ్రెస్ పార్టీ నుండి గెలువాలని గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓ వీరాభిమాని ముడుపు కట్టినట్లు తెలిపారు. గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బొమ్మకంటి పల్లికి చెందిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభిమాని, కాంగ్రెస్ పార్టీ నాయకుడు బైరిశెట్టి సంపత్ మండలంలోని బొమ్మలమ్మ గుట్ట వద్ద ముడుపు కట్టాడు. చొప్పదండి శాసనసభ్యునిగా మేడిపల్లి సత్యం భారీ మెజారిటీతో విజయం సాధించడంతో బుధవారం మహాశివరాత్రి సందర్భంగా బొమ్మలమ్మ గుట్ట వద్ద ఎమ్మెల్యే సమక్షంలో 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నాడు. తన అభిమాన నాయకుడు కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకోవడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు.

# దుబ్బరాజన్న ఆలయంలో భక్తుల నిలువు దోపిడి.

**- కొబ్బరికాయ రూ 50, బెల్లం కిలో రూ 100 - అధికారుల అంగీకారంతోనే అంటున్న గుత్తేదారు.**

**సూర్య సారంగాపూర్**

జగిత్యాల జిల్లాలోనే ప్రఖ్యాత శైవ క్షేత్రం శ్రీ దుబ్బ రాజన్న జాతరలో భక్తుల నిలువు దోపిడి కొనసాగుతుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొబ్బరికాయ, బెల్లం విక్రయించే హక్కులు పొందిన గుత్తేదారు ఒక కొబ్బరికాయ రూ 50, కిలో బెల్లం రూ 100 కు అమ్ముతున్నాడు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాజీ ఆలయ కమిటీ సభ్యులు కొండ్ర రామచంద్రారెడ్డి, వాసం శ్రీనివాస్, కొలపాక రవి,చిందం శ్రీనివాస్ గుత్తేదారును నిలదీయగా ఆలయ అధికారుల అనుమతితోనే ఈ ధరలకు అమ్ముతున్నానని తెలిపాడు. ఇంతకంటే తక్కువ ధరలకు అమ్మితే తనకు వర్క్ అవుట్ కాదని అధికారులకు తెల్పి చెప్పి, వారి సూచన మేరకే ఈ విధంగా ధరలు నిర్ణయించి అమ్ముతున్నానని వివరించాడు. కాగా కాంట్రాక్టు ఒప్పందంలో రూ 30 కి కొబ్బరికాయ, రూ 60 కిలో బెల్లం అమ్మాలని ఉన్నట్టు సమాచారం. దుబ్బరాజన్న జాతర బ్రహ్మోత్సవాల్లో భక్తులను దోపిడీకి గురి చేసి





అధిక ధరలకు కొబ్బరికాయలు, బెల్లం అమ్ముతున్న విషయంపై ఆలయ ఈవో అనూషను ఫోనులో వివరణ కోరగా స్పందించలేదు. అయితే అధికారుల అండదండల తోనే భక్తుల దోపిడీ కొనసాగుతున్నదని ఆరోపణలు



వెల్లువెత్తుతున్నాయి. మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా కొనసాగే దుబ్బరాజన్న జాతర బ్రహ్మోత్సవాల్లో మరో రెండు రోజులు భక్తుల రద్దీ కొనసాగనుంది. ఈ నేపథ్యంలో స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులను ఈ విధంగా దోచుకుంటే భక్తుల మనోభావాలు దెబ్బ తినే ప్రమాదం ఉందని, ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి భక్తులను నిలువు దోపిడీకి గురి చేసే గుత్తేదారుపై అతనికి సహకరించే అధికారులపై చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

# కన్నుల పండువగా మల్లికార్జున స్వామి కల్యాణోత్సవం

**- శివపార్వతులకు పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే**

**సూర్య - మానకొండూర్**

అంగరంగవైభవంగా శైవక్షేత్రాల్లో శివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం శివాలయంలో ప్రత్యేక పూజలు, శివపార్వతుల కల్యాణం వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ భక్తులు నిర్వహించారు. మండలం లోని మానకొండూర్,ఈదుల్లగట్టెపల్లి,గంగిపల్లి, కొండపల్కల, లింగాపూర్, గ్రామాలతో పాటు పలు గ్రామాలలో భక్తులు వేకువజామునే దేవాలయా లకు చేరుకొని, ఉపవాస దీక్షలు చేపట్టి, దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, శివపార్వతుల కళ్యాణాన్ని తిలకించారు.గంగిపల్లి గ్రామలోని శ్రీ ఏదు గుట్ట మల్లిఖార్జున స్వామి ఆలయం లో జరిగిన శివ పార్వతి కల్యాణా నికి మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారా యణ పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కులు సమర్పించు కున్నారు.అనంతరం ఎమ్మెల్యే ను ఆలయ ధర్మకర్త రెడ్డి సంపత్ రెడ్డి శాలువాతో సత్కరించాగ ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టంగ బావిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మర్రి ఓదెలు, రామిడి తిరుమల్ రెడ్డి,ఆయా ఆలయాల ధర్మకర్తలు మీసా సత్యనారాయణ, పోలాడి దేవేందర్ రావు ,అడప రవి, సభ్యులు అడప శ్రీనివాస్, రామినేని రమణ, చెలికాని సదయ్య, తోట అంజి, కొమురెల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి,నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్,చాలిగంటి సంపత్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి,వాల అంజిత్ రావు, పోలాడి రామారావు, కొండ్ర సంపత్,కనకం అశోక్,ముక్కెర సతీష్,బుర్ర శ్రీధర్ గౌడ్%న%, రావుల రవి గౌడ్,మాశం రామకృష్ణ , భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# గుర్తింపు కార్డుతో రండి ఓటు హక్కు వినియోగించుకోండి.

**- ఉదయం 8 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎమ్మెల్సీ ఓటింగ్. - జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఎన్నికలలో ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రంలో ఓటరు గుర్తింపు కార్డుతో పాటు, కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించిన గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని గుర్తుగా చూపించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు. బుధవారం వివేకానంద మినీ స్టేడియం ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాట్లను క్షేత్రస్థాయి లో రూట్ బస్సు లను పరిశీలించారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 71, పోలింగ్ కేంద్రాల్లో 53, పట్టభద్రుల పోలింగ్ కేంద్రాల్లో 20, ఉపాధ్యాయ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో




మొత్తం పట్టభద్రుల ఓటర్స్ 35000 వేల 280 మంది పట్టభద్రులు ,17 వందల 69, మంది టీచర్స్ ఓటర్ ఉన్నారు అని తెలిపారు. రేపు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని అన్నారు. 12 సెక్టర్లలో ప్రతి రూట్ బ్యాలెట్ బాక్సులు డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగిందని అన్నారు. ఎన్నికలలో ఓటర్లు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రంలో ఓటరు గుర్తింపు కార్డుతో పాటు, కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించిన గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని గుర్తుగా చూపించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత తో 144 సెక్షన్ అమలు ఉంటుందని తెలిపారు. ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియను సమర్థవం తంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, ఎస్పీ అశోక్ కుమార్, డి.ఎస్.పి రఘు చందర్, జిల్లా ఎలక్షన్ అధికారులు, ఆర్డీవోలు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్

**- ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్**

**-ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సామాగ్రిని సరిగా చూసుకొని తరలించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల, నియోజకవర్గాల ఎన్నికల పోలింగ్ నిర్వహణ




కోసం ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం పరిశీలించారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.తాగునీటి, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, పీఓ, ఏపీఓ, ఓపీఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యాయా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. బ్యాలెట్ పద్ధతి ద్వారా పోలింగ్ ప్రక్రియను జరిపిం చాల్సిన తీరు గురించి, వెంట తీసుకెళ్లాల్సిన బ్యాలెట్ పత్రాలు, పోలింగ్ సామాగ్రి గురించి ప్రయోగాత్మ కంగా వివరిస్తున్న తీరును గమనించారు.ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల విధులు నిర్వహించడానికి వచ్చిన ఏపీవో , పిఓ, ఓపిఓ, మైక్రో అబ్జర్వర్లు, అధికారులు పోలింగ్ లో ఎలాంటి లోటు పాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలిం చుకోవాలని సూచించారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేం దుకు సిద్ధంగా ఉంచిన బస్సులను పరిశీలించి, సకాలం లో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి పీ.ఎస్ లకు తీసుకెళ్తున్న సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంట నే తమ దృష్టికి తేవాలని సూచించారు. గురువారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్ కొనసాగుతు ందని కలెక్టర్ తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేసి ఎన్నికల సిబ్బందికి అందించా మని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి సిబ్బంది తమకు కేటాయించిన వాహనాలలో నేరుగా పోలింగ్ స్టేషన్లకు చేరుకుని పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటారని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న వారు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# వైభవంగా మహాశివరాత్రి వేడుకలు.

**- కన్నుల పండువగా శివపార్వతుల కళ్యాణం - ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే, ఎంపీ**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లాలో మహాశివరాత్రి వేడుకలు బుధవారం వైభవంగా నిర్వహించారు. పెద్దపల్లి పట్టణంలో మడ్ల రామలింగేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు శివునికి ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. పెద్దపల్లి రైల్వే స్టేషన్ రోడ్ హనుమాన్ ఆలయంలోని శివాలయం, శాంతినగర్ కోదండరామాలయంలోని శివాలయంలో భక్తులు ఉదయం నుండే పెద్ద సంఖ్యలో బారులు తీరి పరమశివుని దర్శనం చేసుకుని పరవశించారు. అలాగే పెద్దపల్లి మండలం రాగినేడులో శ్రీ బాగలింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ నిర్మాణదాత రాష్ట్ర పోలీస్ హౌజింగ్ బోర్డు మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ దంపతులు, పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐలు లక్ష్మన్ రావు, మల్లేష్, మాజీ ఎంపీపీలు గోపగాని సారయ్య గౌడ్, సందనవెన సునీత రాజేందర్, పలువురు ప్రముఖులు హాజరై






స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు, నిర్వాహకులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా శివ పార్వతుల కళ్యాణం ప్రధాన అర్చకులు రాజేశ్వర శర్మచే కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం పలువురు దాతల సహకారంతో భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఆలయ చైర్మన్ పోతురాజుల భూమయ్య, ఉత్సవ నిర్వాహకులు గుమ్మడి విజయ్, శివ భక్తులు, గ్రామస్థులు వేడుకలను పర్యవేక్షించారు. గౌరెడ్డిపేట జీలుగుల మల్లిఖార్జున స్వామి, ముత్తారం దర్మాబాద్ శ్రీ ముక్తేశ్వర స్వామి ఆలయాల్లో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజలు చేశారు. శివ నామస్మరణతో శైవ క్షేత్రాలు మారుమోగాయి.

# కమనీయం రమణీయం శివపార్వతుల కళ్యాణం

## - శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు

**సూర్య,రాయికల్ 3**

ఓం నమశ్శివాయ..హర హర మహాదేవ శంభో శంకర అంటూ రాయికల్ పట్టణంతోపాటు పలు గ్రామాల్లోని దేవాలయాలు భక్తుల యొక్క శివనామస్మరణతో మార్మోగిపోయాయి.రాయికల్ పట్టణంలోని శివాలయం,పంచముఖ లింగేశ్వర ఆలయం,కొత్తపేట శ్రీ రాజరాజేశ్వర నాగాలయం,అల్లిపూర్ అంగడి రాజేశ్వరాలయం,ఇటిక్యాల,రామాజీపేట్ తదితర గ్రామాల్లోని శివాలయాల్లో మహాశివరాత్రి పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా భక్తులు ఉదయం నుండి పెద్ద ఎత్తున ఆలయాలకు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. కొత్తపేట శ్రీ రాజరాజేశ్వర నాగాలయంలో ఆలయ అర్చకులు చెరుకు రాజేశ్వర్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛరణల మధ్య



శివపార్వతుల కళ్యాణం కన్నుల పండుగ నిర్వహించారు.రాయికల్ పట్టణం లోని గుడికోట పంచముఖ లింగేశ్వర ఆలయం లో రమేష్ శర్మ,అల్లిపూర్ రాజరాజేశ్వర ఆలయంలో అంగడి పరమేశ్వర్ ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయాల్లో అర్చకులు ఉదయం స్వామి వారికి పంచామృత అభిషేకాలు చేపట్టి, సాయంకాలం స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన భక్తులకు పాలకమండలి సభ్యులు,దాతల సహకారంతో అన్న వితరణ చేపట్టారు.ఇట్టి శివరాత్రి వేడుకలకు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,జిల్లా తాజా మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్,బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ భోగ శ్రావణి ప్రవీణ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట ఆలయ ఈవో విక్రం, రాయికల్ ఎస్సై సుధీర్ రావు, గిరిధర పద్మయ్య,ఆలయ కమిటీ చైర్మన్ లు దానవేని రాము,మచ్చ శ్రీధర్,దాసరపు వేణు,ఆయా గ్రామాల తాజా మాజీ ప్రజాప్రతినిధులు,ఆలయ పాలకమండలి సభ్యులు,వివిధ పార్టీల నాయకులు,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### మార్కపురి తిరుపతి ఆశయాలను కొనసాగిద్దాం

**సూర్య-గోదావరిఖని:**

ప్రజా ఉద్యమ నాయకుడు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్, తన ఇంటి పేరునే సిపిఐ గా మార్చుకొని అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించిన మార్కపురి తిరుపతి ఆశయాలను కొనసాగించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోషికమోహన్, నగర కార్యదర్శి కె.కనకరాజ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని ఎల్.బి నగర్ లోని సిపిఐ జెండా వద్ద దివంగత సిపిఐ తిరుపతి 9వ వర్ధంతి సభ ఆయన కుమారుడు, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గోషిక మోహన్, కనకరాజ్ ముందుగా తిరుపతి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి ఘటించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా ఉద్యమ నాయకుడు నిరంతరం ప్రజా సమస్యల కోసం పోరాడుతూ కమ్యూనిస్టు పార్టీ పక్షాన మొదటిసారి రామగుండంలో మునిసిపల్ కౌన్సిలర్ గా ఎన్నికై ప్రజావాణిని కౌన్సిల్ లో విన్నవించిన గొప్ప ప్రజా నాయకుడు అని కొనియాడారు. ఎల్.బి నగర్ లో నిర్మించబోయే సిపిఐ తిరుపతి స్మారక భవన్ ప్రజలకు అందగా, ఉద్యమాలకు నిలయంగా మారాలని వారు ఆకాంక్షించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి తాళ్లపల్లి మల్లయ్య, నాయకులు రేణిగుంట్ల ప్రీతం, రాణవేణి సుధీర్ కుమార్, ఆసాల నవీన్, సాదుల శివ, తిరుమల, బూడిది మల్లేష్, రొంటాల లింగయ్య, సదానందం శ్రీనివాస్, మొండి తదితరులు పాల్గొన్నారు.

### పలువురికి సన్మానం..!

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద వన్ వరల్డ్ వన్ పీపుల్ ఆధ్వర్యంలో శివరాత్రిని పురస్కరించుకుని బుధవారం భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఇజం ప్రజా బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సత్వర న్యాయం ప్రజల వనరులను ప్రభుత్వ సంస్థ గా ప్రజలకు అందించాలని వన్ వరల్డ్ వన్ పీపుల్ నేత రాణవేణ లక్ష్మణ్ కోరారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికుడు చిప్పకుర్తి పోచాలు, రైతు లెక్కల గోపాల్, చందు, కళాకారుడు మల్లేష్ లను గ్రామ ప్రజల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇనగంటి మురళి మనోహర్ రావు, నల్లవెల్లి శంకర్, మట్ట రాజయ్య, ఈదునూరి ఎల్లయ్య ,దాసరి రామచంద్రం, ఆర్ ఎల్ పీరయ్య, నగునూరి నర్సయ్య గౌడ్, కల్వల రాజేశం, కదారి మల్లయ్య, బొమ్మిడి రాములు తదితరులు పాల్గొన్నారు.



### పేకాటరాయుళ్ల పట్టివేత.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామ శివారులో కొంతమంది పేకాట ఆడుతున్న పలువురిని పట్టుకున్నట్లు కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై సులువ వెంకటేష్ తెలిపారు. బుధవారం పక్కా సమాచారం మేరకు సాయంత్రం తమ సిబ్బందితో కలిసి పేకాటపై దాడి చేయగా ఏడుగురు వ్యక్తులు ఆడుతుండగా ఇద్దరు వ్యక్తులు పట్టుబడక మిగతా ఐదుగురు పరారీలో ఉన్నట్లు ఎస్సై తెలిపారు. వారి వద్ద నుండి 30, 240 రూపాయలను, మూడు మొబైల్ ఫోన్లు, ఆరు బైక్లను స్వాధీన పరుచుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పేకాట ఆడుతూ పట్టుబడిన వారిలో ఆశన్న పల్లి గ్రామానికి చెందిన ముస్కు శ్రీకాంత్, నాగిరెడ్డి సంజీవ్,పెగడపల్లి గ్రామానికి చెందిన గట్టు బాలాజీ, దేశెట్టి శ్రీకాంత్,కొండ సారయ్య, నక్కల గట్టయ్య, గోపు ప్రభాకర్, తదితరులు ఉన్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.

### ఘనంగా సర్దార్ ఎల్.మల్లయ్య ద్వితీయ వర్ధంతి

**సూర్య కొత్తపల్లి.......**

సర్దార్ ఎల్ మల్లయ్య ద్వితీయ వర్ధంతి సందర్భంగా విద్యార్థి భవన్ ఉజ్వల పార్క్ కరీంనగర్ లో పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘ పెద్దలు పాల్గొని వారు చేసిన సేవలను గుర్తు చేశారు.గంగపుత్రుల ఐక్యత కొరకు పాటుపడిన ఎ ఎల్ మల్లయ్య వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పర్రే రాజేశం, పెద్దపల్లి నరేందర్, గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షులు మోసం అంజయ్య అసోసియేట్ అధ్యక్షులు కంటే రామచందర్ సెక్రటరీ గడప కోటేష్ కుమార్ పట్టణ కార్యదర్శి నాగుల రాజారాం రాంపూర్ డివిజన్ అధ్యక్షులు గాండ్ల సత్యనారాయణ సెక్రెటరీ రాచకట్ల అమరేందర్ పట్టణ ఉపాధ్యక్షులు గడప సత్యనారాయణ మంకమ్మ తోట డివిజన్ అధ్యక్షులు నాగుల కనకయ్య సెక్రటరీ సాన రమేష్ గడప లక్ష్మీనారాయణ కంటే రాజేంద్రప్రసాద్ పర్రే రవి గంగపుత్ర సంఘం బోయవాడ అధ్యక్షులు నాగుల సత్యనారాయణ పారి పెల్లి సుధాకర్ గడప మల్లేశం పెద్దపెల్లి సత్యనారాయణ గ జంకుంట ఉమా గుడిపల్లి మహేందర్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



### కాంగ్రెస్ సీనియర్ నాయకుడికి నివాళులు అర్పించిన ప్రణవ్

**సూర్య, వీణవంక**



నిఖార్సయిన కాంగ్రెస్ నాయకున్ని కోల్పోవడం బాధ కలిగించదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. వీణవంక మండలం ఎలబాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నల్లగొని వీరయ్య గౌడ్ మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందగా బుధవారం ప్రణవ్ వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వీరయ్య కాంగ్రెస్ పార్టీకి విశేష సేవలు అందించారని, వారి సేవలు మరువలేనివని, భవిష్యత్ లో పార్టీ తరపున వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎలబాక గ్రామ శాఖ నాయకులు పాల్గొన్నారు.

### అంత్యక్రియలో పాల్గొన్న ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం ఎలబాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈరన్న గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, కష్టపడ్డ కార్యకర్త కుటుంబానికి భరోసా కల్పించి మనో ధైర్యాన్ని చేకూర్చారు. చివరగా అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు సురేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుండేటి మహేష్, మండల అనిల్ రెడ్డి, తాళ్లపెల్లి తిరుమలేష్, నలగొని సతీష్, ఉమ్మడి సందీప్, రంజిత్ రెడ్డి, శ్రీకాంత్, బొంకూర్ కుమార్, పంజాల అరవింద్, సుమన్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు



### పెద్ద లింగాపూర్ 'క్రికెట్ క్రీడకారులకు' సామాగ్రి అందజేత.

**సూర్య,ఇల్లంతకుంట.**

మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామ క్రీడాకారులకు క్రికెట్ సమాగ్రి టీ షర్ట్స్,క్యాప్స్ ను కేతిరెడ్డి నవీన్ రెడ్డి బుధవారం అందజేశారు. ఈసందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే చదువుతో పాటు క్రీడలపై మక్కువ పెంచుకొని క్రీడల్లో రాణించాలన్నారు.యువత గంజాయి మత్తు వంటి చెడు వ్యసనాలకు దూరంగా వుండి క్రమశిక్షణగా ప్రవర్తించి అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు.క్రీడలతో ఆరోగ్యం స్నేహభావం క్రమశిక్షణకి దోహదపడ్తాయన్నారు.క్రీడల్లో గెలుపు,ఓటములు సహజమని,క్రీడా స్ఫూర్తిని చా టాలని అన్నారు.క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు.ప్రతిభ గల క్రీడా కారులకు కొదవలేదని,క్రీడా పోటీల ఏర్పాటు వలన గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల నైపుణ్యత బయటకు వస్తుందన్నారు.క్రీడా సామాగ్రి విలువ దాదాపు రూ. 45వేలు వుంటుందని క్రీడాకారులు తెలిపారు. అనంతరం ఈ సందర్భంగా కేతిరెడ్డి నవీన్ రెడ్డి ని యువకులు, క్రీడాకారులు, గ్రామస్థులు శాలువ లతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గన్నేరం నర్సయ్య,మీసరగండ్ల అనీల్ కుమార్,కేతిరెడ్డి మధుసూదన్ రెడ్డి,అమ్ముల అశోక్,ల్యాగల భాగయ్య,ఎల్లవేణి రమేష్,పయ్యావుల బాలయ్య,పయ్యావుల కనుకయ్య,క్రీడాకారులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

### ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం కనపర్తి గ్రామంలో విలేజ్ పెట్రోలింగ్ చేస్తుండగా గ్రామ శివారులో ట్రాక్టర్ ఇసుక లోడుతో ఎదురైంది. అనుమతి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్ డ్రైవర్ కొలిపాక శ్రీధర్, ఓనర్ సుద్దాల దేవుడు లని అరెస్ట్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

